క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



ఆర్మూర్‌టౌన్: పెర్కిట్‌లో ఉన్న ఎంవీఐ కార్యాలయంలో గురువారం ఆరోగ్య చైతన్య వేదిక నూతన క్యాలెండర్‌ను ఆర్మూర్ ఎంవీఐ వివేకానంద్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జక్కుల మోహన్, గంగాసాగర్, నవీన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో వాల్‌పోస్టర్లు..



బోధన్: మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 19న నిర్వహించే తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను యూనియన్ రాష్ట్ర ప్రతినిధి బి మల్లేశ్ కార్మికులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. సభను కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులు గంగారాం, కొండల్‌వాడి గంగామణి, లాలయ్య, పోశవ్వ, చిన్న గంగవ్వ, సావిత్రి పాల్గొన్నారు.

ఘనంగా అఖండ సౌభాగ్య నోము



నందిపేట్: మండల కేంద్రంలో మహిళలు గురువారం గ్రామ దేవతా నోమును ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పోచమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తమ పసుపు కుంకుమలు చల్లంగా ఉండాలని అఖండ సౌభాగ్యం కోసం గ్రామంలోని 108 ఇళ్లవద్దకు మౌనంగా తోపుడు బండితో వెళ్లి ముత్తయిదువులకు గాజులు, పసుపు, కుంకుమలు అందజేశారు.

ఘనంగా జైపాల్‌రెడ్డి జయంతి



పెర్కిట్: ఆలూర్ మండలం మచ్చర్లలో గురువారం దివంగత మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పా త్ర ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో నా యకులు షేక్ సమీర్, జితేందర్, మల్లేశ్, సంజీవ్, న వీన్, రమేశ్, నారాయణ, వినయ్ పాల్గొన్నారు.

గ్రామీణ శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న తౌటి భూమయ్య

నిజామాబాద్ నాగారం: గ్రామీణ శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలని శాస్త్రవేత్త తౌటి భూమయ్య చారి అన్నారు. గురువారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 29 ఏళ్ల నుంచి ఎన్నో పరిశోధనలు చేసి 52 ఇన్నోవేషన్స్ చేశానని, ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందిస్తే జిల్లాకు మంచి పేరు తీసుకొస్తానని అన్నారు. 1996లో పవన విద్యుత్ మిషన్ విండ్ మిల్ తయారుచేసి రాష్ట్రపతి అవార్డుతో పాటు రూ. 25 వేల పురస్కారం అందుకున్నానని, 2012లో రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్‌లో పవన విద్యుత్ మిషన్ విండ్ మిల్ తయారు చేశానన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో గ్రామీణ శాస్త్రవేత్తలలో మొదటి శాస్త్రవేత్తగా పేరు వచ్చిందని అన్నారు. తాను చేసిన రెండు ఇన్నోవేషన్‌లకు పేటెంట్ రైట్స్ కూడా వచ్చాయని పేర్కొన్నారు.

గ్రామాల్లో అధికారుల సర్వే

- రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం..
- సర్వేను పరిశీలించిన అధికారులు



జాకోరాలో సర్వేను పరిశీలిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

వర్ని/ మాక్లూర్/ వేల్పూర్/ ఆర్మూర్‌టౌన్/ పెర్కిట్/ కోటగిరి/ వర్ని/ ఎడపల్లి: రైతు భరోసా కోసం అధికారులు క్షేత్రస్థాయిలో సన్నాహక చర్యలు ప్రారంభించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సాగుకు యోగ్యం కాని, సాగు చేయని భూముల గుర్తింపునకు, రేషన్ కార్డుల కోసం గురువారం సర్వే నిర్వహించారు. వర్ని మండలంలోని జాకోర, వర్ని రెవెన్యూ గ్రామాల్లో రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. సాగులో లేని భూములను గుర్తించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

మాక్లూర్ మండలంలోని బొంకన్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల సర్వేను ట్రెయినీ కలెక్టర్ సంకేత్‌కుమార్ పరిశీలించారు. సర్వేలో తప్పులు ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీవో టి శ్రీనివాస్, స్పెషల్ అధికారి ముత్తెన్న, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ, అంక్సాపూర్, వేల్పూర్ గ్రామాల్లో అధికారులు సాగు చేయని భూముల గుర్తింపునకు సర్వే నిర్వహించారు. పచ్చలనడ్కుడలో టక్కరి గంగాధర్, గట్టువుతల నర్సారెడ్డి, పోగుల గంగాధర్, సీహెచ్ మోహన్, ఏనుగు నవీన్ స్వచ్ఛందంగా తమ ప్లాట్ల భూమికి రైతు భరోసా వదులుకుంటామని అధికారులకు తెలిపారు. వీరితో పాటు మరి కొందరు



పచ్చలనడ్కుడలో మాట్లాడుతున్న అధికారులు

తమ ప్లాట్ల భూముల వివరాలు వెల్లడించారు. ఆర్‌ఐ గోపాల్, ఏఈవో స్నేహశ్రీ, రైతులు ఉన్నారు.

ఆర్మూర్ పట్టణంలోని 36వార్డుల్లో 36మంది అధికారుల ద్వారా రేషన్‌కార్డుల వెరిఫికేషన్ చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజులు తెలిపారు. ఈనెల 20 వరకు సర్వే కొనసాగుతుందన్నారు.

ఆలూర్ మండలం దేగాంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రేషన్ కార్డు లబ్ధిదారులను గుర్తించడానికి సర్వే నిర్వహించారు. లబ్ధిదారుల జాబితా ఆధారంగా వివరాలు సేకరించారు. మచ్చర్లలో 92 మంది అర్హులకు రేషన్‌కార్డులు మంజూరైనట్లు తెలిపారు.

పోతంగల్ మండలం హెగ్డోలి, రుద్రూర్ మండలం అక్బర్‌నగర్, కోటగిరి మండలం లింగాపూర్, యాద్‌గార్‌పూర్, వల్లాభాపూర్, బర్ధిపూర్, లింగాపూర్, గన్నారం, గ్రామాల్లో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు రైతు భరోసా కోసం క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించారు. పోతంగల్ మండలం హెగ్డోలిలో సర్వేపై అవగాహన సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాల సర్వేపై అవగాహన కల్పించారు.

వర్ని మండలం వడ్డేపల్లి, శ్రీనివాస కాలనీలో జీపీ సిబ్బంది నిర్వహిస్తున్న కొత్త రేషన్ కార్డుల సర్వేను ఎంపీడీవో వెంకటేశ్ పరిశీలించారు. సర్వేలో తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎంపీవో మారుతి, జీపీ కార్యదర్శి సాయిలు ఉన్నారు.

ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి, ఎడపల్లి గ్రామాల్లో తహసీల్దార్ ధన్వాల్, వ్యవసాయాధికారి సిద్ధరామేశ్వరం వేర్వేరుగా సర్వే చేపట్టారు.



బొంకన్‌పల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ట్రెయినీ కలెక్టర్ సంకేత్‌కుమార్



పోతంగల్: హెగ్డోలిలో..



కోటగిరి మండలం లింగాపూర్‌లో..

‘పసుపు బోర్డు విధి విధానాలు వెల్లడించాలి’

వేల్పూర్: నిజామాబాద్‌కు కేంద్రప్రభుత్వం ప్రకటించిన పసుపుబోర్డు విధి విధానాలు రైతులకు వెల్లడించాలని బీఆర్‌ఎస్ జిల్లా రైతు నాయకుడు మిట్టపల్లి మహిపాల్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. పసుపు రైతులు చేస్తున్న పోరాటాన్ని గుర్తించి కేంద్రం జాతీయ పసుపుబోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం, జిల్లాకు చెందిన పల్లెగంగారెడ్డిని బోర్డు చైర్మన్‌గా నియమించడంపై సంతోషం వ్యక్తం చేశారు. పసుపు రైతుల మేలు కోసం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో వేల్పూర్‌లో 40ఎకరాల భూమిని స్పైస్‌పార్కు కోసం కేటాయింపజేశారన్నారు. పసుపుబోర్డు ద్వారా అందులో రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

పసుపు బోర్డు చైర్మన్‌కు సన్మానం



మాక్లూర్: పసుపు బోర్డు చైర్మన్‌గా నియమితులైన పల్లె గంగారెడ్డిని గురువారం ఆయన స్వగృహం అంకాపూర్‌లో బీజేపీ మాక్లూర్ మండల సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో గోవూరు ఒడ్డెన్న, నేమూరి నర్సాగౌడ్, పీర్‌సింగ్, ప్రశయ్‌తేజ్, సురేశ్‌నాయక్, చింత ప్రవీణ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు



నవీపేటలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నవీపేట/ వర్ని: జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుపై బీజేపీ నాయకులు గురువారం నవీపేట మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎంపీ అర్వింద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ద్యాగ సరీన్, వంశీ మోహన్, శ్రీనివాస్ గౌడ్, మైసరాధ, ఆనంద్, రాజేంద్ర కుమార్ గౌడ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. చందూరు మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు విఠల్, గణేశ్, నర్సింలు, గాండ్ల శ్రీనివాస్, శివ, కిరణ్, యోగేశ్వర్ గౌడ్, విఘ్నేశ్‌రెడ్డి, బన్నీరెడ్డి, బాలకృష్ణ, శైలేష్, అజయ్, నిఖిల్, భార్గవ్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో లెనిన్ వర్ధంతి సభ గోడప్రతులను సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈనెల 21న హైదరాబాద్‌లో నిర్వహించే శతవర్ధంతి సభను పార్టీ నాయకులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, నాయకులు దేవారం, సురేశ్, రాజేశ్వర్, అరవింద్, నారాగౌడ్, సాయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

రుద్రూర్: లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా పయనిస్తే విజయం తథ్యమని ఎస్సై సాయన్న అన్నారు. రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్‌లో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన 13 మందిని గురువారం రాత్రి గ్రామ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు సరోజి గంగారాం, గ్రామ కమిటీ అధ్యక్షుడు పట్ల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై సాయన్న

ఆకట్టుకున్న పోలీస్ కళాజాత

రుద్రూర్: మండలంలోని బొప్పాపూర్‌లో గురువారం రాత్రి పోలీస్ కళా బృందం సభ్యులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎస్సై సాయన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, హెల్మెట్ వల్ల ఉపయోగాలు పలు అంశాల గూర్చి బృందం సభ్యులు వివరించారు.

రథయాత్రకు తరలిన డప్పు కళాకారులు



బోధన్: ఎస్సీ వర్గీకరణ అమలుకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ప్రారంభమైన వెయ్యి గొంతుకలు, లక్ష డప్పుల రథయాత్రకు సాలూర మండల కేంద్రం నుంచి డప్పు కళాకారులు, ఎమ్మార్పీఎస్‌నాయకులు తరలివెళ్లారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పోచిరాం, డప్పు కళాకారులు సుభాష్, రవి, మరయ్య, లింబయ్య, సంతోష్, సాయిలు, పీరయ్య, పోశెట్టి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ కృషి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

బోధన్: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో పట్టణ, మండలాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గురువారం పంపిణీ చేశారు. సబ్బండవర్గాల ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారంటీ స్కీంలను పూర్తి స్థాయిలో అమలుకు ప్రభుత్వం ముందుకెళ్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. అనంతరం ఉర్దూఘర్‌ను సందర్శించారు. అక్కడ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ప్రవేశపరీక్షలకు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, టీపీసీసీ డెలిగేట్ బి గంగాశంకర్, కౌన్సిలర్లు శరత్ రెడ్డి ,శ్రీకాంత్ గౌడ్,దూప్ సింగ్, ఇమ్రాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘అసత్య ప్రచారాలు మానుకోవాలి’



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిపై అధికార, విపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు మానుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్ భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు వినయ్‌రెడ్డి ఇద్దరు కలిసి నందిపేట్‌లో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డికి వ్యతిరేకంగా పోస్టర్లు వెలువడడానికి కారణమన్నారు. ఇద్దరు కలిసి ఎమ్మెల్యే ప్రతిష్టను భంగం కలిగించేలా చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. ఎమ్మెల్యేపై మరోసారి ఇలాంటి ఘటనలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, జెస్సు అనిల్, కలిగోట గంగాధర్, సంతోష్, గంగోని సంతోష్, పాలెపు రాజు, మందుల బాలు, ఆకుల శీను పాల్గొన్నారు.

సమాచారం..

నేడు ఎమ్మెల్యే పర్యటన

రెంజల్: మండలంలో పలు అభివృద్ధి పనులను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభిస్తారని పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్‌ఖాన్ పేర్కొన్నారు. గురువారం సాటాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్‌నగర్‌లో నూతన జీపీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, రెంజల్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. రైతు వేదికలో బూత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి దండిగుట్టలో నూతనంగా నిర్మించిన జీపీ భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ధనుంజయ్, సాయారెడ్డి, సాయిబాబాగౌడ్, కుర్మె శ్రీనివాస్, పోచయ్య పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మాదిగ సంఘంలో ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గం గురువారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా పాలెపు కిశోర్, ఉపాధ్యక్షుడిగా పత్రి శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా కొలిప్యాక బొర్రన్న, కార్యదర్శిగా ధర్పల్లి రాకేశ్, సంయుక్త కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా పోడేటి ధర్మయ్య, సలహాదారులుగా బెజుగం గంగాధర్, పత్రి రవి, పాలెపు రాజేశ్వర్, పాలెపు రవికిరణ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సింగారపు భూమేశ్, ఉగ్గెర భూమేశ్వర్, మైలారం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	గేమ్ ఛేంజర్(తెలుగు)- 12.00, 3.20, 6.40, పుష్ప-2(తెలుగు)-10.00
స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3	డాకు మహారాజు (తెలుగు)- 10.10, 1.15, 4.20, 7.25, 10.30
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు) - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.45,4.30,7.35, 10.20
స్క్రీన్-2	గేమ్‌ఛేంజర్ -1.10,7.35 10.35 డాకు మహారాజు(తెలుగు)-4.30
స్క్రీన్-3	డాకుమహారాజు(తెలుగు)-11.00, 7.35,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.10, 1.10, 4.10, 7.10, 10.10
స్క్రీన్-2	డాకు మహారాజు (తెలుగు)- 10.20, 1.25, 7.35, 10.40 ఎమర్జెన్సీ(హిందీ)-4.30
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)- 12.00, 3.20, 6.40 ఎమర్జెన్సీ(హిందీ)-10.00
స్క్రీన్ -4	ఎమర్జెన్సీ(హిందీ)-12.00 ఆజాద్(హిందీ)-3.05, 10.15 పుష్ప-02(తెలుగు)-6.10
లలితామహల్	గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,700	వెండి(కిలో)	95,500
22 క్యారెట్స్	74,460		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

మీ-సేవకు మూడు గ్రామాలు దూరం

- ఇబ్బందుల్లో జీజీ నడ్కుడ, గాదేపల్లి, చిన్నయానం ప్రజలు
- పౌర సేవలకు పొరుగు గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి



డొంకేశ్వర్: ఇంటర్నెట్ సేవలు ప్రతి గ్రామానికి చేరినా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ–సేవ సర్వీసులు మాత్రం కొన్ని గ్రామాలకు అందడం లేదు. డొంకేశ్వర్ మండలంలోని పలు మారుమూల గ్రామాల్లో పౌర సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జీజీ నడ్కుడ, గాదేపల్లి, చిన్నయానం జీపీలుగా ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా కనీసం మూడు ఊర్లకు కలిపి ఒక మీ–సేవ కేంద్రం కూడా లేదు. ఈ మూడు గ్రామాలు కలిపి మూడు వేలకు పైగా జనాభా ఉందని, మీ–సేవ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. కుల, ఆదాయ, నివాస, బర్త్, డెత్, ఇతర ధ్రువపత్రాలతో పాటు ఇంటి నిర్మాణ, విద్యుత్ మీటర్ తదితర అనుమతులు పొందేందుకు వేరే గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. పౌర సేవల కోసం దూరంగా ఉన్న నూత్‌పల్లి, డొంకేశ్వర్ లాంటి గ్రామాలకు వెళ్లడం కష్టంగా ఉందని వాపోతున్నారు. స్వగ్రామంలో మీ–సేవ కేంద్రం ఉంటే త్వరగా పౌర సేవలు పొందేందుకు అవకాశం ఉంటుందని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రధాన సమస్యగా మారింది



జీజీ నడ్కుడ, గాదేపల్లి, చిన్నయానం గ్రామాలు దగ్గరగా ఉంటాయి. మాకు మీ-సేవ కేంద్రం లేదు. దీంతో మూడు గ్రామాల ప్రజలు సర్టిఫికెట్ల కోసం వేరే గ్రామానికి వెళ్లాల్సి వస్తోంది. అధికారులు వీలైనంత త్వరగా మీ–సేవ సెంటర్ ఏర్పాటు చేయాలి.

– దంతాల తిరుపతి, జీజీ నడ్కుడ

ముగిసిన సాలూర క్రికెట్ టోర్నమెంట్

బోధన్: సంక్రాంతిని పురస్కరించుకుని సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్దన్ నేతృత్వంలో నిర్వహించిన సాలూర క్రికెట్ టోర్నమెంట్ సీజన్-4 పోటీలు గురువారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో సాలూర గ్రామ ఛత్రపతి శివాజీ టీం ప్రథమ స్థానంలో, కల్దుర్కి టీం ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేత జట్లకు తహసీల్దార్ శశిభూషణ్, సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్ నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో బస్వంత్‌రావు పటేల్, ఇల్తెపు శంకర్, అల్లె రమేశ్, మందర్న రవి, సురేశ్ పటేల్, నాగరాజు, బుద్దె లక్ష్మణ్, ప్రకాశ్ పటేల్, కన్నె సాయిరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేత జట్టుకు నగదు, షీల్డ్ అందిస్తున్న తహసీల్దార్, సొసైటీ చైర్మన్